# ఎన్‌కౌంటర్

ఎమ్. నాగలక్ష్మి

"అన్నయ్యా! ఇతను సిద్ధార్థ. నీకు చెప్పాను కదూ నా క్లాస్‌మేట్'' వైదేహి సిద్ధార్థని అనుభవ్‌కి పరిచయం చేసింది.

"బ్యూటిఫుల్ నేమ్... హాండ్సమ్ ఛాప్'' అనుభవ్ సిద్దార్థతో చేయి కలుపుతూ అన్నాడు.

అనుభవ్ కామెంట్‌తో వైదేహి కళ్ళు మిలమిలా మెరిసాయి ఆనందంతో, తృప్తితో. సిద్దార్థ కొంచెం బిడియంగా "థాంక్యూ సర్'' అన్నాడు.

"ఇతను సిద్ధార్థ. వైదేహి సెలక్షన్ సింప్లీ సూపర్బ్ కదూ'' అప్పుడే పనిమనిషితో కాఫీ తీసుకొచ్చిన భారతితో అన్నాడు అనుభవ్.

వైదేహి వదిన వంక గర్వంగా చూసింది. భారతి అనుభవ్ వైపు ఓసారి చూసి పేలవంగా నవ్వి వాళ్ళ ఎదురుగా కూర్చుంది.

ఆమెలో సన్నటి వణుకు. కళ్లల్లో భయం, ఆదుర్దా బయటకి కనిపించకుండా అనుభవ్, సిద్ధార్థలకి కాఫీ అందించి వాళ్ళ మాటల మీద దృష్టి నిలపడానికి ప్రయత్నించింది.

సిద్ధార్థ తన గురించి చెప్తున్నాడు. అతను తల్లి దండ్రులకి ఒక్కడే సంతానం. అమ్మానాన్నా పల్లెటూరిలో వుంటారు. తండ్రి స్కూల్ టీచర్, కొద్దిగా పొలం వుంది. ఎమ్మెస్సీ పూర్తయ్యాక తమ ఊరికి దగ్గరగా ఏదైనా జాబ్ చేస్తూ తల్లిదండ్రులతో కలసి ఉండాలనేది సిద్ధార్థ ఆలోచన.

"వైదేహి చిన్నప్పటినుంచీ చాలా మొండిది. తను అనుకున్నది జరగాల్సిందే. వైదేహిని చేసుకుందామని మా అత్త కొడుకు అమెరికాలో కలలు కంటూ కూర్చున్నాడు. పాపం వాడికి అదృష్టం లేదు. యూ ఆర్ వెరీ లక్కీ సిద్ధార్థ. మా చెల్లెలు నిన్ను ఇష్టపడుతోంది. అయితే చదువు పూర్తి కావడానికి ఇంకా దాదాపు ఏడాది వుంది. చదువు పూర్తి కాగానే మీ వాళ్ళని కలుసుకుని సంబంధం ఖాయం చేసుకుందాం. అంతవరకూ మీరు చదువుమీద దృష్టి పెట్టండి'' అనుభవ్ నవ్వుతూ వైదేహి, సిద్ధార్థల వంక చూసాడు.

వైదేహి మనస్సు దూదిపింజంలా తేలికయింది. అన్నయ్య తన నిర్ణయం హర్షిస్తాడో లేదోనని భయపడింది. బావ శ్రీకర్‌తో పోలిస్తే సిద్ధార్థ అన్నింట్లో తక్కువ స్థాయిలోనే ఉన్నాడు. ఆస్తి, అంతస్తు, చదువు అందంలో కూడా శ్రీకర్‌దే పైచేయి. అయినా సిద్ధార్థలో నిర్మలత్వం, నిరాడంబరత వైదేహిని ముగ్ధురాలిని చేసాయి. అందుకే అనుభవ్ ఓకే అనేంతవరకూ వైదేహి మనస్సు అస్థిమితంగానే వుంది.


సిద్ధార్థ అందరి దగ్గరా వీడ్కోలు తీసుకుని హాస్టల్‌కి వెళ్లిపోయాడు.

అనుభవ్ క్లబ్‌కి వెళ్తొస్తానని బైక్‌మీద బయలుదేరాడు. అన్నయ్య అటు వెళ్ళగానే వైదేహి, భారతిని రెండు చేతులతో చుట్టేసింది.

"చూసావా... అన్నయ్య నా మాట కాదనడు అన్నానా... నువ్వే ఊరికే 'ఆయన అప్‌సెట్ అవుతారు, పెద్ద గొడవై పోతుందని' భయపడిపోయావు.''

"ఐయామ్ వెరీ హ్యాపీ వైదేహి. నేను అనవసరంగా భయపడ్డాననుకుంటా. ఏమైనా ఇంక శ్రద్ధగా చదువుకో టెన్షన్ తగ్గించుకుని'' భారతి పైకి నవ్వుతూ అన్నా 'ఇల్లలకగానే పండుగ కాదు' అనుకుంది లోలోపల. అనుభవ్‌లో ఓ కోణమే తెలుసు వైదేహికి. ఒక్కగానొక్క చెల్లెలు. అది తల్లీ దండ్రీలేని పిల్ల అని అన్నీ తనే అయి ప్రాణంలా చూసుకునే అన్నయ్య. చిన్నప్పటినుంచీ అన్నయ్యలో ఒకవైపునే చూసింది వైదేహి. కానీ భారతికి అనుభవ్ వ్యక్తిత్వంలో అవతలి వైపు కూడా తెలుసు. ఆనందంతో వెలిగిపోతున్న వైదేహి మొహం వంక చూడలేనన్నట్లు మొహం తిప్పుకుంది భారతి. ఆమెకు ఖచ్చితంగా తెలుసు అనుభవ్‌కి వైదేహి పెళ్లి సిద్ధార్థతో జరగడం ఇష్టం లేదని. వైదేహి మొదటిసారి సిద్ధార్థ గురించి చెప్తున్నప్పుడు అతని మొహంలో మారిన రంగులు. వాటిని బయటపడకుండా అతడు తనని తాను కంట్రోల్ చేసుకున్న తీరు భారతి మర్చిపోలేదు.

వైదేహి ఆనందం తాత్కాలికమే. సిద్ధార్థ వైదేహి జీవితం నుండి నిష్క్రమిస్తాడు. అది తప్పదు. కానీ ఎలా అన్నదే. వైదేహికి ఏమాత్రం అనుమానం రాకుండా అనుభవ్ ఏం చేయదల్చుకున్నాడు? భారతికి భార్గవ్ గుర్తుకొచ్చాడు. భారతిని ప్రేమించినందుకు, భారతి కూడా అతన్ని ప్రేమించినందుకు అనుభవ్ తన అధికారంతో భార్గవ్‌ని ఎంతో లాఘవంగా కటకటాల వెనక్కి పంపి భారతికి భర్త అయ్యాడు.



బమ్మిని తిమ్మి, తిమ్మిని బమ్మి చేయడానికి అతని పోలీసు అధికారం సహాయపడింది. ఈ సంగతి భారతి ఇంట్లో వాళ్ళకి కూడా తెలియదు. భారతికి, భార్గవ్‌ని వేటాడిన అనుభవ్‌కి తప్ప.

అనుభవ్, భారతీల ఇళ్ళు ఒకే వీధిలో వున్నాయి. ఇద్దరి ఇళ్ళ మధ్యా మొదటినుంచీ రాకపోకలు, ఎంతో ఆప్యాయతా ఉండేవి. అనుభవ్ ఉద్యోగం వచ్చాక భారతితో తన మనస్సు విప్పి చెప్పాడు పెళ్లి చేసుకుంటానని. కానీ భార్గవ్‌ని ప్రేమిస్తున్న కారణంగా భారతి 'నో' అంది.

అనుభవ్ మౌనంగా వెళ్లిపోయాడు. భారతి చదువు పూర్తవగానే ఇంట్లో తన ప్రేమ గురించి చెప్పాలనుకుంది. భార్గవ్‌ని వాళ్ళు ఒప్పుకుంటారన్న ధీమా కూడా వుంది. కాదు అనడానికి ఏ కారణం లేదు కూడా.

ఆ రోజు కాలేజీలో యూనియన్‌కి యాజమాన్యానికి గొడవలు వచ్చాయి. అది చిలికి చిలికి



గాలివానగా దెబ్బలాటకి దారి తీసింది. స్టూడెంట్స్‌ని అదుపులో పెట్టడానికి పోలీసు బృందం వచ్చింది. స్టూడెంట్స్‌ని రెచ్చగొడుతున్నారు అన్న మిషమీద భార్గవ్, మరికొంతమంది స్టూడెంట్స్ అరెస్టు చేయబడ్డారు. నిజానికి భార్గవ్ యూనియన్ మెంబర్ కావడం, ఆ రోజు కాలేజీలో ఉండడం తప్ప అతను చేసిన తప్పు ఏమీలేదు. కానీ విచిత్రంగా అతనే ప్రధాన కారకుడిగా నిరూపించబడి కటకటాల వెనక్కి నెట్టబడ్డాడు. అదెలా జరిగిందో, ఎందుకు జరిగిందో భారతికి తప్ప వేరెవ్వరికీ ఊహించే వీలులేదు. భారతి ప్రేమకథ ఇంట్లో తెలియకుండానే ముగిసింది. భారతి అనుభవ్ అర్ధాంగి అయింది. తన తప్పు ఏం లేకపోయినా తనెందుకు ఇరికించబడ్డాడు అన్నది భార్గవ్‌కీ తెలియదు. భారతితో ప్రేమకథ ఎందుకు ఫుల్‌స్టాప్ పడింది, తనెందుకు అరెస్టు చేయబడి దోషిగా నిలబడ్డాడు అన్నది అర్థం కాక భార్గవ్ డిగ్రీ పూర్తి చేయకుండానే ఊరు విడిచి వెళ్లిపోయాడు.

★★★

"వైదేహీ! చదువుకుంటున్నావా?"

"అవును వదినా. ఏమైనా పని వుందా?"

"అబ్బే ఏంలేదు. ఈమధ్య సిద్ధార్థ ఇంటికి రాలేదేం? ఊళ్ళోలేడా?"


"ఇక్కడే ఉన్నాడు వదినా. పరీక్షలు దగ్గరికి



# విజియం కోసం

'హాయ్' చిత్రం తన కొడుకు ఆర్యన్ రాజేష్‌ను తారాపథంలోకి తీసుకువెళుతుందని ఇవివి ఎంతో ఆశపడ్డాడు. కానీ నిరాశే ఎదురైంది. పోనీ 'సొంతం' ఆర్యన్‌కు బ్రేక్ ఇస్తుందనుకున్నారు. కానీ ఈసారి కూడా అంచనాలు దెబ్బ తినడంతో తండ్రీకొడుకులిద్దరూ ఎంతో నిరుత్సాహపడ్డారు. ఇక ఇవివి తన కొడుకు ఆర్యన్ రాజేష్‌కి ఒక మంచి హిట్ ఇవ్వాలన్న కసితో తనే స్వయంగా రంగంలోకి దిగాడు. తమిళంలో సూపర్‌హిట్ అయిన చిత్రాన్ని తెలుగులో ఆర్యన్ హీరోగా నిర్మిస్తున్నాడు. ఎందరికో బ్రేక్‌నిచ్చిన తన తండ్రి ఈ చిత్రం ద్వారా తనకూ బ్రేక్ ఇస్తాడన్న ఆశతో వున్నాడు ఆర్యన్ రాజేష్. చూద్దాం! పరాజయ బాటలో పయనిస్తున్న ఆర్యన్ కెరీర్‌ను ఇవివి విజయపథాన నడిపించాలని మనసారా కోరుకుందాం!

\- కావ్య




వస్తున్నాయికదా. శ్రద్ధగా చదువుకుంటున్నాడు. అందుకే నేను కూడా ఫోన్ చేసి డిస్టర్బ్ చేయడం లేదు.''

"నిన్న శ్రీకర్ ఫోన్ చేసాడు కదా. అతనికి సిద్ధార్థ గురించి చెప్పావా? అనవసరంగా ఆశలు పెంచుకుంటున్నాడు.''

"చెప్పాలనే అనుకున్నాను వదినా ఎన్నోసార్లు. కానీ అన్నయ్య సిద్ధార్థ వాళ్ళ ఇంటికి వెళ్లి సంబంధం ఖాయం చేసేదాకా చెప్పవద్దన్నాడు.''

"సిద్ధార్థ ఊరు కుంట్లపల్లి కదూ. అక్కడ నక్సలైట్ల బెడద ఎక్కువ అని విన్నానే!''

వైదేహి భారతి వంక విచిత్రంగా చూసింది. తలా తోకా లేకుండా మధ్యలో నక్సలైట్ల గురించి ఎందుకు మాట్లాడుతోంది?

భారతికి తన మనస్సులో మాట, భయం ఎలా చెప్పాలో అర్థం కావడంలేదు.

పొద్దున్న అనుభవ్ ఫోన్ చేస్తున్నప్పుడు అనుకోకుండా విన్న మాటలు ఎలా అన్వయించుకోవాలి? వైదేహికి ఎలా చెప్పాలో తెలియడంలేదు.

అనుభవ్ ఎక్కడికైనా కేసుల పనిమీద వెళ్తున్నా భారతికి ముందుగా చెప్పడు. ఆఖరి నిముషంలో చెబుతాడు. లేదా వెళ్తాంటే మొబైల్ ఫోన్‌లో చెప్తాడు. అనుకోకుండా ఈ రోజు తను ఫోన్ సంభాషణ వింది.

"వైదేహీ! నీ పెళ్లి సిద్ధార్థతో జరుగుతుందంటావా?''

"ఏంటి వదినా... అన్నయ్య ఒప్పుకున్నాడు. అయినా అనుమానమా!''

భారతికి తన ప్రేమకథ, అనుభవ్ భార్గవ్‌ని ఎలా తప్పించాడు అన్నది క్లుప్తంగా చెప్పింది.

"ఇప్పుడు నేను మీ అన్నయ్య భార్యనేకాదు, ఆయన పిల్లల తల్లిని కూడా. అయినా అతని స్వభావంలో రెండోవైపు నేను చూసాను. నువ్వు చూడబోతున్నావు. నేను చెప్పాల్సింది చెప్పాను. ఇంక నీ ఇష్టం. నీ ప్రేమ ఏ ఎన్‌కౌంటర్‌లోనో ముగియకుండా ఎలా కాపాడుకుంటావో...'' భారతి పొద్దున్న తను విన్న సంభాషణ చెప్పింది.

వైదేహి నిస్తేజంగా కూర్చుండిపోయింది.

వదిన మాటలు నమ్మాలా? అన్నయ్యని నమ్మాలా? ఎన్నోసార్లు తను శ్రీకర్‌తో సిద్ధార్థ విషయం చెప్తానన్నప్పుడు వారించింది. ఇందుకేనా? అన్నయ్య తన అధికారం ఇలా దుర్వినియోగం చేస్తున్నాడా? ఎంతో నిజాయితీగల ఆఫీసర్ అని పేరున్న అన్నయ్య చెల్లెలి జీవితాన్ని నిర్దయగా నలిపేయ ప్రయత్నిస్తాడా?

వైదేహి సిద్ధార్థ హాస్టల్‌కి ఫోన్ చేసింది. నిజం తేల్చుకోవడానికన్నట్లు.

"హలో వైదేహీ! ఇంకో పదినిముషాలు ఆలస్యం చేసి వుంటే నేను ఉండేవాడిని కాదు. ఏంటీ టెన్షన్‌గా ఉందా?''

"టెన్షనా? ఎందుకూ?'' వైదేహి విస్తుపోయింది.

"మీ అన్నయ్య చెప్పలేదా? రేపు మా అమ్మానాన్నలని కలుస్తాను. నన్ను అక్కడికి రమ్మన్నారు. నీకు తెలియదా?''

వైదేహి తలమీద పిడుగు పడ్డట్టయింది. అంటే వదిన చెప్పింది నిజం కాబోతోందా? వాళ్లింటికి మాటలకి వెళ్తున్నట్లు తనకెందుకు చెప్పలేదు. సిద్ధార్థకి చెప్పడం ఏమిటి? కలుసుకోమనీ, అదీ దారిలో వున్న ఊరిలో ఏదో కొండ దగ్గరికి రమ్మనడంలో అంతరార్థం ఏమిటి? వైదేహి తల గిర్రున తిరుగుతోంది.

"సిద్ధార్థ! నేను హాస్టల్‌కి వస్తున్నాను. నేను వచ్చేవరకూ నువ్వు బయలుదేరవద్దు. ప్లీజ్ నీతో మాట్లాడాలి'' వైదేహి ఫోన్ పెట్టేసి ఓ నిశ్చయానికి వచ్చి గబగబా తయారై బయటకి నడిచింది.

★★★

"అన్నయ్యా! మమ్మల్ని ఆశీర్వదించు'' జంటగా పాదాలకి నమస్కరిస్తున్న సిద్ధార్థ, వైదేహిలవంక నిర్ఘాంతపోయి చూసాడు అనుభవ్.

"నిన్న సిద్ధార్థని కలుసుకుందామని హాస్టల్‌కి వెళ్తుంటే నా ఫ్రెండ్స్ ఓ బాబా దగ్గరికి తీసుకువెళ్లారు అన్నయ్యా! ఆయన ఏది అంటే అది తప్పక జరుగుతుందిట. ఆయన నన్ను చూస్తూనే ఈ రోజు నువ్వు ప్రేమించినవాడితో నీ పెళ్లి కాకపోతే ఇంకెప్పుడూ కాదు అన్నాడు. నాకెంతో భయం వేసింది. సిద్ధార్థని ఎంతో కష్టపడి ఒప్పించి గుళ్లో సింపుల్‌గా పెళ్లి చేసుకున్నాం. వదినకి కూడా చెప్పలేదు. పెళ్లి చేసుకుని వచ్చే చెప్పాం.''

"వైదేహి నా మాట వినలేదండీ. మీ అన్నయ్య మా పేరెంట్స్‌తో మాట్లాడి ఇంకో నెలలో పెళ్లి చేస్తారు. ఇలా ఎవ్వరికీ చెప్పకుండా ఏమిటి? అని ఎంత వారించినా వినలేదు. బాబా మాట పొల్లుపోదని ఫ్రెండ్స్ కూడా వైదేహికి వంత పాడారు. గుళ్ళో దండల మార్పిడి అయింది. పబ్లిక్‌గా మీరెప్పుడు ఓకే అంటే అప్పుడే భార్యాభర్తలవుతాం'' అంటున్న సిద్ధార్థ మాటలు అనుభవ్ తలకి ఎక్కడంలేదు. రాత్రి విజయవంతంగా ముగించిన ఎన్‌కౌంటర్ ఫెయిలయినట్టు అనిపించింది అనుభవ్‌కి.

★